క్లుప్తంగా

కామాక్షితాయి సేవలో కృష్ణపట్నం పోర్టు సీఈఓ



సీఈఓ దంపతులను సత్కరిస్తున్న అర్చకులు

బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని జొన్నవాడలో కొలువైన మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి అమ్మవారిని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జి.జగన్నాథరావు దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. తొలుత గణపతిస్వామి, సుబ్రహ్మణ్యంస్వామి, మల్లికార్జునస్వామి, కామాక్షితాయి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ దంపతులను అర్చకులు శేషవస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు, ఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని చెల్లాయపాళెంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీడీ మృదుల మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కూలి రోజుకు నాలుగు గంటల పాటు పనులు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు క్షేత్రస్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరారు. రోజుకు రూ.272 గిట్టుబాటు కూలీ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు చేసే ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఆమె వెంట టీఏ సూరజ్, ఎఫ్ఏ విష్ణు ఉన్నారు.

నేడు యార్డులో టమాటాల పంపిణీ

పొదలకూరు : స్థానిక నిమ్మమార్కెట్ యార్డులో బుధవారం టమాటాలను రాయితీపై కిలో రూ.50కు పంపిణీ చేస్తామని ఏఎంసీ సెక్రటరీ నవీన్‌కుమార్‌రెడ్డి మంగళవారం తెలిపారు. కుటుంబానికి కిలో టమాటాలు మాత్రమే పంపిణీ చేస్తామన్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు రెండో విడత టమాటాలను తెప్పిస్తున్నట్లు వెల్లడించారు.

ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలు

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



తోటపల్లిగూడూరు : వెంకన్నపాళెంలో ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

తోటపల్లిగూడూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజల చెంతకే సర్కార్ సేవలు అందుతున్నాయని, ఇందులో వలంటీర్లు, సచివాలయ సిబ్బంది కృషి ఎంతో ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని వెంకన్నపాళెం సచివాలయంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష శిబిరానికి మంత్రి కాకాణి హాజరై, అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ 20 రోజుల నుంచి జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాల్లో 2.65 లక్షల వలంటీర్లు, 1.50 లక్షల సచివాలయ ఉద్యోగులు, 3 వేల మంది మండల స్థాయి అధికారులు కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు తెలిపారు. ముందుగా సౌత్‌ఆములూరులో పార్టీ జెండాను మంత్రి ఆవిష్కరించారు. జేసీ కూర్మనాథ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జెడ్పీటీసీ ఎంబేటి శేషమ్మ, వైస్ ఎంపీపీ చెరుకూరు శ్రీనివాసులునాయుడు, పార్టీ మండల కన్వీనర్ శంకరయ్యగౌడ్, సచివాలయ మండల కన్వీనర్ సురేంద్రబాబు, స్థానిక నేతలు గంగాధర్‌రెడ్డి, మహేంద్ర, మల్లేశ్వర్, సుబ్రహ్మణ్యంగౌడ్, చిరంజీవులగౌడ్, సర్పంచ్ మణి, ఎంపీటీసీ అమ్మణమ్మ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

ఇందుకూరుపేట : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీపీఓ సుస్మితారెడ్డి కోరారు. ఇందుకూరుపేటలో జగనన్న సురక్ష శిబిరం మంగళవారం నిర్వహించగా, డీపీఓ విచ్చేసి అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. అనంతరం స్థానిక సచివాలయంలో అధికారులతో శాఖా పరమైన అంశాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో డీసీఎం డైరెక్టర్ గునుపాటి సురేష్‌రెడ్డి, ఎంపీడీఓ నాగేంద్రబాబు, డీటీ బషీర్ పాల్గొన్నారు.

- కొమరికలో తహసీల్దార్ సుబ్బయ్య ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈఓపీఆర్డీ వసుంధర, స్థానిక నేతలు గూడూరు ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ వసుంధర తదితరులు పాల్గొన్నారు. రెండు గ్రామాల్లో 2,261 సర్టిఫికెట్లను అర్జీదారులకు అందజేసినట్లు ఎంపీడీఓ వివరించారు.

మధ్యవర్తుల్లేని సమాజంలోనే పేదల అభివృద్ధి

కొడవలూరు: మధ్యవర్తుల్లేని సమాజంలోనే పేదల అభివృద్ధి సాధ్యమని, ఆ దిశగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు అన్నారు. మండలంలోని నార్తురాజుపాళెంలో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. గతంలో ప్రభుత్వ పథకాలకు సిఫార్సులు అవసరమయ్యేవని, ప్రస్తుతం అర్హతే ఆధారంగా పథకాల అమలు జరుగుతోందన్నారు. డీపీఓ సుస్మితారెడ్డి, ట్రెయినీ కలెక్టర్ సౌజన్య, తహసీల్దార్, ఎంపీడీఓలు రమాదేవి, పి.సుబ్రహ్మణ్యం, ఎంపీపీ జి.జ్యోతి, సర్పంచ్ బి.సుప్రియ, పంచాయతీ కార్యదర్శి జి.జాలయ్య, సచివాలయాల కన్వీనర్ కొండా శ్రీనివాసులురెడ్డి, నాయకులు మాణిక్యరావు, మోహన్‌రావు, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదల కోసమే 'జగనన్న సురక్ష'

ముత్తుకూరు : పేదలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ఎంపీపీ గండవరం సుగుణ అన్నారు. ముత్తుకూరు–2 సచివాలయంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్షలో ఆమె పాల్గొన్నారు. మొత్తం 1,519 ఇళ్లకు గానూ 1,281 ఇళ్లను సర్వే చేయగా, 752 ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు షేక్.నవీద్, ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాసులు, సర్పంచ్ బూదూరు లక్ష్మి, వైఎస్సార్‌సీపీ నేత కె.లక్ష్మణరెడ్డి, ఈఓపీఆర్డీ హేమంత్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రతి గడపకు వెళ్లి..

పొదలకూరు : సచివాలయ పరిధిలోని ప్రతి గడపకు వెళ్లి వారికి కావాల్సిన సర్టిఫికెట్ల వివరాలను తెలుసుకుని జగనన్న సురక్ష క్యాంపు ద్వారా అందజేస్తున్నామని ఎంపీడీఓ టి.నగేష్‌కుమారి అన్నారు. మండలంలోని నేదురుమల్లి, నావూరు సచివాలయాల్లో జరిగిన జగనన్న సురక్ష శిబిరాల్లో డిప్యూటీ తహసీల్దార్ గణేష్ సాయితో కలిసి ఎంపీడీఓ పాల్గొని, అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ శిబిరాల్లో సమస్యలపై కూడా వినతిపత్రాలను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కె.కసనానాయక్, పంచాయతీ కార్యదర్శులు మాధవి, అనిల్‌కుమార్, సర్పంచ్‌లు రమేష్, వెంకటరమణయ్య, వెంగయ్య, జయమ్మ, సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పెంచలనాయుడు, సుబ్బరత్నమ్మ, నేతలు కె.ఆనంద్‌రెడ్డి, హరి, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమం

మనుబోలు : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని జెడ్పీటీసీ సభ్యురాలు చిట్టమూరు అనితమ్మ అన్నారు. మండలంలోని చెరుకుమూడి సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో ఆమె పాల్గొని, అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శివకృష్ణయ్య, ఏఓ రవికుమార్‌రెడ్డి ఎంపీపీ గుండాల వజ్రమ్మ, సర్పంచ్ కూరపాటి సుబ్బమ్మ, ఎంపీటీసీ గుండాల శిరీష, వైఎస్సార్‌సీపీ నేతలు కరీముల్లా, అజయ్‌కుమార్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచితంగా సర్టిఫికెట్ల అందజేత

కోవూరు : జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు ఉచితంగా సర్టిఫికెట్లను అందజేస్తున్నట్లు డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరు సచివాలయం–1లో జరిగిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో ఆయన పాల్గొని, అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ కవరగిరి శ్రీలత, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఎంపీడీఓ శ్రీహరి, తహసీల్దార్ పద్మజ, మండల సచివాలయాల కన్వీనర్ కవరగిరి ప్రసాద్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

- **కోవూరు(విడవలూరు) :** జగనన్న సురక్ష ద్వారా పేదలకు ఎంతో ఉపయోగకరమని మండల సచివాలయ కన్వీనర్ కాటంరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామతీర్థంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువీకరణ పత్రాలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ వేణుంబాక భవానమ్మ, జెడ్పీటీసీ లక్ష్మయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ పూండ్ల అచ్యుత్‌రెడ్డి పాల్గొన్నారు.



మనుబోలు : సర్టిఫికెట్ అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు అనితమ్మ



ఇందుకూరుపేట : అధికారులతో మాట్లాడుతున్న డీపీఓ సుస్మితారెడ్డి



పొదలకూరు : నేదురుమల్లిలో..



విడవలూరు : రామతీర్థంలో..



కోవూరు : మండల కేంద్రంలో..



కొడవలూరు: సర్టిఫికెట్‌ను అందజేస్తున్న డీసీఎమ్మెస్ చైర్మన్, చిత్రంలో డీపీఓ సుస్మితారెడ్డి



ముత్తుకూరు : ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న నాయకులు

పూర్తిస్థాయిలో విద్యాకానుక పంపిణీ

మనుబోలు : మండలంలో పూర్తిస్థాయిలో జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశామని ఎంఈఓ శేషాద్రివాసు తెలిపారు. మనుబోలులోని పుస్తకాల స్టోర్ పాయింట్ నుంచి వాహనాల్లో వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు మంగళవారం పుస్తకాలను తరలించారు. వీటిని ఎంఈఓ పర్యవేక్షించి, మాట్లాడారు. మండలంలోని 53 ప్రభుత్వ పాఠశాలలకు రెండో విడతకు సంబంధించి 9,437 పుస్తకాలను తరలించినట్లు తెలిపారు. ఆయన వెంట ఎంఈఓ–2 రమేష్‌కుమార్, సీఆర్పీలు స్వరూప, జయరామయ్య, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఆదిశేషయ్య, రమేష్‌రెడ్డి, షౌకత్ ఉన్నారు.

బడిఈడు పిల్లలు పాఠశాలల్లోనే ఉండాలి

- ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త సుబ్రహ్మణ్యం



చిన్నారులను పాఠశాలల్లో చేర్పించాలని సూచిస్తున్న అధికారులు

కొడవలూరు: బడిఈడు పిల్లలు విధిగా పాఠశాలల్లోనే ఉండాలని ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త ఎల్‌వీకే సుబ్రహ్మణ్యం తెలిపారు. ఎంఈఓ, ఐటీడీఏ ఏఎంఓ, సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన కొడవలూరు ఎన్టీఆర్ కాలనీలో బడిబయట పిల్లలపై మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో ఏడుగురు గిరిజన చిన్నారులను గుర్తించారు. ఆ పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వం పేద పిల్లల విద్యకు కల్పిస్తున్న వసతుల గురించి వివరించి చదువు ద్వారా పిల్లలు బంగారు భవిష్యత్తు పొందవచ్చని తెలియజేశారు. దీంతో తల్లిదండ్రులు తమ చిన్నారులను పాఠశాలలకు పంపేందుకు అంగీకరించడంతో ఏడుగురిని కొడవలూరు హైస్కూల్ లేదా గిరిజన గురుకులంలో చేర్పించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తల్లిదండ్రుల్లో సరైన అవగాహన లేకపోవడం వల్లే పిల్లలను పాఠశాలలకు పంపడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత, పథకాల గురించి వివరించి వారిలో చైతన్యం తెప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి.వసంతకుమారి, ఐటీడీఏ ఏఎంఓ వై.శాంతకుమారి, వెల్ఫేర్ అసిస్టెంట్ బాలకృష్ణ, మహిళా పోలీసు వెంకటసుబ్బమ్మ, సీఆర్పీలు రమేష్, లీలయ్య, వలంటీర్ ఖాజాబీ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పెద్దపీట



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం: గడప గడపలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని 14, 15వ వార్డుల్లో ఆయన మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలను కేటాయించారని, వీటితో సీసీరోడ్లు, సైడ్ కాలువలను నిర్మిస్తామన్నారు. నియోజకవర్గంలో 75 సచివాలయాల పరిధిలో 86,806 ఇళ్లను సందర్శించామన్నారు. ప్రతి ఇంటా విశేషాదరణ లభించిందని తెలిపారు. కౌన్సిలర్లు చీర్లప్రసాద్, అనంతమ్మ, ప్రమీలమ్మ, నాగరాజు, శివకుమార్‌రెడ్డి, మల్లారెడ్డి, యానాదిరెడ్డి, శ్రీదేవి, రహమత్, షకీలాబేగం, జయంతి, సత్యనారాయణ, కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పొదలకూరుకు మంత్రి కాకాణి రాక

పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పొదలకూరు సబ్‌స్టేషన్లో ఏఈ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు బుధవారం 10.30 గంటలకు వస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి మంగళవారం తెలిపారు. ఏఈ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.

టీడీపీ ఆరోపణలు సరికాదు

కోవూరు : మండలంలోని పాటూరులో కొందరు టీడీపీ వార్డు సభ్యులు సర్పంచ్ బైన శ్రీదేవిపై చేసిన ఆరోపణలు సరికాదని వైఎస్సార్‌సీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు కేతా మల్లికార్జున అన్నారు. మండలంలోని పాటూరులో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కొందరు వార్డు సభ్యులు పనిగట్టుకుని డీపీఓకి తప్పుడు సమాచారంతో ఫిర్యాదు చేశారని, అందులో వాస్తవం లేదన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో కుల చిచ్చులు పెట్టవద్దని హితవు పలికారు. సురేంద్ర, విజయసేనారెడ్డి, వార్డు సభ్యులు సుబ్బరాయుడు, శివాని, కోటమ్మ, సచివాలయ కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్షయ బాధితులకు పోషకాహారం



పోషకాహార కిట్లను అందజేస్తున్న వైద్యాధికారి

పొదలకూరు : ప్రధాన మంత్రి టీబీ ముక్తభారత్ అభియాన్ ద్వారా క్షయ బాధితులకు మంగళవారం మండలంలోని మహ్మదాపురం పీహెచ్‌సీలో పోషకాహార ధాన్యాలను డాక్టర్ ఎం.రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ సోకంగానే కృంగిపోవాల్సిన అవసరం లేదని, వైద్యులు సూచించిన మందులను వాడితే నయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రిషిత, వైద్యారోగ్య అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

డయేరియా బాధితులకు భరోసా



చికిత్స పొందుతున్న మార్తమ్మను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న

- మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే ఆదేశం

బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని ఇస్కపాళెం పంచాయతీ, పల్లాప్రోలు ఎస్సీ కాలనీలో వారం రోజుల నుంచి డయేరియాతో బాధపడుతున్న వారిని ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి మంగళవారం పరామర్శించి, భరోసా కల్పించారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు ఆదేశాలిచ్చారు. అలాగే గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామంలో 25 ఏళ్ల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంక్ స్థానంలో నూతన ట్యాంక్‌ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా, వెంటనే ప్రతిపాదనలు పంపాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు.

ట్రస్టు ద్వారా రూ.1.20 లక్షలు అందిస్తాం

డయేరియా వల్ల పోతురాజు లీలమ్మ, దాసరి వెంకయ్య మృతిచెందగా వారి కుటుంబాలకు రూ.50 వేల చొప్పున అందజేస్తానని ఎమ్మెల్యే ప్రసన్న చెప్పారు. అలాగే అస్వస్థతకు గురై కోలుకున్న ధనమ్మ, అక్కయ్యలకు రూ.10 వేల చొప్పున తన తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు ద్వారా అందిస్తామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సుధీర్, స్థానిక నేతలు కోడూరు మధుసూదన్‌రెడ్డి, కావలి వెంకటేశ్వర్లు, ఆదిశేషయ్య ఉన్నారు.

అవాస్తవాలు రాయడం దారుణం



మాట్లాడుతున్న ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్యంనాయుడు

బుచ్చిరెడ్డిపాళెం: జొన్నవాడలోని కామాక్షితాయి ఆలయాన్ని దాతల సహకారంలో అభివృద్ధి చేస్తుంటే ఎల్లో మీడియా అవినీతి జరుగుతోందని అవాస్తవ కథనాలు రాయడం దారుణమని ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు అన్నారు. ఆలయంలోని తన కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 2018లో చేసిన కోటి కుంకుమార్చన కేవలం దాతల సహకారంలో వైభవంగా నిర్వహించామని, ఇటీవల మహాకుంభాభిషేకాన్ని కూడా దాతల సహకారంతో చేశామన్నారు. అయితే దాతలు తమకు నగదు రూపేణ ఇవ్వరని, వారికి కేటాయించిన వాటిని తీసుకొచ్చి కార్యక్రమాన్ని జరిపిస్తారని తెలిపారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న కోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని కూడా దాదాపు 11 రోజుల పాటు చేస్తామని, రోజుకో దాత సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ఇలా దాతల మనోభావాలు దెబ్బతినే విధంగా వార్తలు రాయడం సమంజసం కాదన్నారు. దీనిపై విచారణకైన సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యుడు శివకుమార్, అర్చకులు పాల్గొన్నారు.